రాంరెడ్డి కుటుంబ సభ్యులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

బోర్ల రాంరెడ్డి కుటుంబంతో కేటీఆర్ మాటామంతి

- రాంరెడ్డి దొడ్లో వేసిన బోరు పరిశీలన

నీలగిరి, ఏప్రిల్1 : నల్లగొండ పర్యటనలో భాగంగా సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండలంలోని ముషంపల్లిలో పర్యటించి బోర్ల రాంరెడ్డిగా పేరొందిన బైరెడ్డి రాంరెడ్డి కుటుంబ సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాంరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఫొటోలు దిగారు. అనంతరం రాంరెడ్డి ఇంటి ఎదురుగా ఉన్న దొడ్డిలో ఇటీవల వేసిన బోరును పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని బోర్లు వేశారని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఫీట్లు వేశారు, నీళ్లు వచ్చాయా? అని రాంరెడ్డిని అడుగగా.. గత పదేండ్లలో ఒక్కబోరు వేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నాలుగైదు బోర్లు వేశానని, అందులో ఒక్కటి కూడా సక్సెస్ కాలేదని చెప్పారు. రాంరెడ్డిని ఓదార్చిన కేటీఆర్ ధైర్యంగా ఉండాలని, భవిష్యత్‌లో మంచి రోజులు వస్తాయని తెలిపారు.

జడ్పీ చైర్మన్‌కు కేటీఆర్ పరామర్శ

నీలగిరి : కాలిగాయం కారణంగా ఇంటి వద్దే ఉండి విశ్రాంతి తీసుకుంటున్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. నల్లగొండలో మీటింగ్ అనంతరం నరేందర్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

ఆయన వెంట మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్, గాదరి కిశోర్, నల్లబోతు భాస్కర్‌రావు, నోముల భగత్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

జిల్లాలో 30, 30(ఎ) యాక్ట్ అమలు

ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, ఏప్రిల్ 1 : జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 1 నుంచి 30 వరకు నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్-1861 అమలు చేస్తున్నట్లు ఎస్పీ చందనాదీప్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారుల ముందస్తు అనుమతి లేనిదే జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా, ప్రజాధనానికి నష్టం వాటిల్లేలా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టవద్దని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులకు సహకరించాల్సిందిగా కోరారు. అనుమతి లేకుండా పైచర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు చేరువలో పోలీస్ సేవలు..

ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని ఎస్పీ చందనా దీప్తి అన్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా వచ్చిన బాధితుల నుంచి తన ఛాంబర్‌లో ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడారు. సుమారు 35 ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు.

యువతలో చైతన్యం నింపేలా నాటకాలు ఉండాలి

- ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

ప్రశంసాపత్రాలు, పారితోషికం అందుకుంటున్న కళాకారులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 1 : పద్య, సాంఘిక నాటకాలు యువతలో చైతన్యం నింపేలా ఉండాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని కేసీఆర్ కళాభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించే జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటకోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఆర్డీఓ శ్రీనివాస్‌రావు జ్యోతి వెలిగించి నాటకోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న కలలకు జీవం పోసేలా నాటకోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన నాటకాలు ప్రేక్షకులను అలరించాయి. అనంతరం కళాకారులకు ప్రశంసాపత్రాలు, పారితోషికం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తిశర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మ, గ్యార సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచార కార్యదర్శి ఉపేందర్, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- వ్య.కా.స ప్రధాన కార్యదర్శి వెంకట్

చిట్యాల, ఏప్రిల్ 1 : త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ పిలుపునిచ్చారు. చిట్యాలలోని సీపీఎం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని గద్దె దించేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 1 నుంచి జూన్ 1 వరకు సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో వ్య.కా.స రాష్ట్ర అధ్యక్షుడు నాగయ్య, కార్యదర్శి అయిలయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు లింగస్వామి, రవినాయక్, సరోజ, మారయ్య, బాలసైదులు, కుమారస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్
విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన విధిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
మరిన్ని వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నిడమనూరు : ఎన్నికల విధులపై శిక్షణ తరగతులను ఉద్దేశించి మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నిడమనూరు, ఏప్రిల్ 1 : ఎన్నికల విధులను ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని నాగార్జునసాగర్ అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎన్నికల విధులపై ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర అవగాహనతో ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించేందుకు శిక్షణ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. అనంతరం ఎన్నికల విధులపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నిడమనూరు, అనుముల, తిరుమలగిరి(సాగర్), గుర్రంపోడు తాసీల్దార్లు జంగాల కృష్ణయ్య, జయశ్రీ, యాదగిరి, కిరణ్ ఎంఈఓ రాము, సిబ్బంది రాజిరెడ్డి, సందీప్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలి

- పీఓ, ఏపీఓల శిక్షణలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : ఎన్నికల విధులను పారదర్శకంగా నిర్వహించాలని ఆర్డీఓ శ్రీనివాస్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సోమవారం పీఓ, ఏపీఓలకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగడంలో పీఓ, పీఏఓల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఉద్యోగి నడుచుకోవాలని సూచించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కోడ్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు ఆధారాలు లేకుండా పలు వాహనాల్లో తీసుకెళ్తున్న రూ.31,39,367 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ అసెంబ్లీ పరిధిలో 264 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎన్నికల్లో అవకతవకలు చోటుచేసుకుంటే వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్ 8689295001కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసినట్లయితే 90 నిమిషాల్లోనే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో తాసీల్దార్లు, శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి

- బీసీ గురుకులాల కార్యదర్శి సైదులు

విద్యార్థిని ప్రశ్నలు అడుగుతున్న బీసీ గురుకులాల కార్యదర్శి సైదులు

నందికొండ, ఏప్రిల్ 1 : గురుకులాల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బీసీ గురుకులాల కార్యదర్శి సైదులు అన్నారు. నందికొండ హిల్‌కాలనీలోని బీసీ గరుకుల పాఠశాల, కళాశాలను సోమవారం సందర్శించి తరగతి గదులు, వసతి గృహం, భోజన శాలలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడానికి గురుకుల విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు. డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల శాతం తక్కువగా ఉందని, విద్యార్థులు కళాశాలలకు వచ్చేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట నల్లగొండ ఆర్‌సీఓ షకీనా, ప్రిన్సిపాల్ రజినీకాంత్, రవీంద్రాచారి, పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్

- ఎంవీఐ సాయిప్రసాద్

పట్టుబడిన వాహనాలతో ఎంవీఐ సాయిప్రసాద్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

శాలిగౌరారం, ఏప్రియల్ 1 : వాహనాలకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు లేకుంటే వాహనాలను సీజ్ చేస్తామని నల్లగొండ అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సాయిప్రసాద్ హెచ్చరించారు. సోమవారం శాలిగౌరారం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా తిరుగుతన్న 3 ట్రాక్టర్లు, డీసీఎంను సీజ్ చేసి శాలిగౌరారం పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యక్తిగత వాహనాలతోపాటు ఇతర వాహనాలను కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట శాలిగౌరారం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నగదు పట్టివేత

కట్టంగూర్, ఏప్రిల్ 1 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై పోలీసులు సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న హనుమంతరావు కారులో రూ.2 లక్షల నగదును గుర్తించారు. ఈ డబ్బుకు ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు. పట్టుకున్న నగదును కలెక్టర్ కార్యాలయంలో అప్పజెప్పినట్లు చెప్పారు. తనిఖీల్లో ఏఎస్ఐ అష్జల్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

కట్టంగూర్, ఏప్రిల్ 1 : ఆరు నెలలుగా చెల్లించని వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది సోమవారం ఎంపీఓ సన్ని అబ్రహాంకు వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీల్లో డబ్బులు లేవనే కారణంతో గత ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. జీతాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేయాల్సి వస్తుందని, ప్రభుత్వం స్పందించి వేతనాలు విడుదల చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంజయ్య, శంకర్, రేణుక, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, రత్నం, యాదయ్య, వెంకన్న ఉన్నారు.

తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

చందంపేట(దేవరకొండ) : బీఆర్ఎస్ సమావేశానికి దేవరకొండ నుంచి పెద్ద సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. తరలిన వారిలో టీవీఎన్‌రెడ్డి, సురేశ్‌గౌడ్, సుభాశ్ గౌడ్, రాహత్‌అలీ, చందంపేట మండల నాయకులు సర్వయ్య, అనంతగిరి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, మున్నయ్యయాదవ్, శంకర్‌రావు, రాములుగౌడ్, రాజవర్ధన్‌రెడ్డి, నర్సయ్య, దశరథం, లోక్యానాయక్, రాజు ఉన్నారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

నేరేడుగొమ్ము(చందంపేట), ఏప్రిల్ 1 : సరదాగా ఈతకు వెళ్లిన ఓ యువకుడు మృత్యువాతపడిన ఘటన సోమవారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని రహమంతాపూర్‌కు చెందిన వైద్యనాథ్ కుమారుడు రోహణ్(18) తన స్నేహితులు ఎనిమిది మందితో కలిసి వైజాగ్‌కాలనీ సమీపంలోని కృష్ణా జలాల్లో సరదాగా గడిపేందుకు ఆదివారం కారులో వచ్చారు. ఈ క్రమంలో ఈతకు వెళ్లిన రోహణ్ నీట మునిగాడు. స్నేహితులు ఎంత గాలించినా ఆచూకీ లభ్యం కాలేదు. సోమవారం మృతదేహం లభ్యమైంది. రోహన్ డిగ్రీ పూర్తి చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

నకిరేకల్, ఏప్రిల్ 1 : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం తెల్లవారుజామున మండల కేంద్రంలో జరిగింది. ఎస్ఐ గోపీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌హెచ్-65పై సుమారు 4:30 గంటలకు నగేశ్ హోటల్ ఎదురుగా సూర్యాపేట వైపు వెళ్లే క్రమంలో గుర్తుతెలియని వాహనం గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొట్టింది. దాంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని వయసు 45నుంచి50 ఉంటుందని, మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712670145, 8008352919 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

నల్లగొండ రూరల్ , ఏప్రిల్ 1 : రోజు రోజుకూ ఎండలు ముదురుతున్న నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని నల్లగొండ ఆర్డీఓ రవికుమార్ సూచించారు. సోమవారం ఆయన మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. అలాగే నర్సింగ్ భట్ల, కుదావన్‌పూర్, అప్పాజీపేట, ఎం.దుప్పలపల్లి, తొరగల్, పెద్ద సూరారం, చిన్నసూరారంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీపీఎం రామలింగయ్య, ఏపీఏం వినోద ప్రారంభించారు. తాసీల్దార్ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, సీసీలు శారద, గీత, నరసింహ, ఆంజయ్య, వీబీకేలు, రైతులు పాల్గొన్నారు.

తిప్పర్తి : మండలంలోని దుప్పలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిప్యూటీ తాసీల్దార్ ఆబేదా ప్రారంభించారు. యర్రగడ్డలగూడెం, పజ్జూరు, తానేదార్‌పల్లి, రామలింగాలగూడెం, అంతయ్యగూడెంలో ఏపీఎం శ్రీదేవి ప్రారంభించారు.

చిట్యాల : మండలంలోని తాళ్లవెల్లంల, వనిపాకలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసీల్దార్ కృష్ణ ప్రారంభించారు.

కేతేపల్లి : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సివిల్ సప్లయ్ డీటీసీఎస్ జ్యోతి సూచించారు. మండలంలోని బొప్పారం, గుడివాడలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు.

శాలిగౌరారం : స్థానిక మార్కెట్ యార్డ్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీఓ లక్ష్మయ్య ప్రారంభించారు.

నిడమనూరు : మండలంలోని ఊట్కూరులో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని తాసీల్దార్ జంగాల కృష్ణయ్య ప్రారంభించగా, మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ వేతన కార్యదర్శి జానయ్యగౌడ్ ప్రారంభించారు.

హాలియా : అనుముల మండలంలోని రామడుగు, మారేపల్లి, పులిమామిడి, శ్రీనాథపురంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ తాసీల్దార్ రఘు, ఆర్ఐ శంకర్, ఏపీఎం కళావతి ప్రారంభించారు. కొత్తపల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో అనుముల, ఇబ్రహీంపేట, యాచారంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సహకార సంఘం కార్యదర్శి సత్యం ప్రారంభించారు.

త్రిపురారం : మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం అశోక్‌కుమార్ ప్రారంభించారు.

కట్టంగూర్ : మండలంలోని అయిటిపాముల, చెర్వుఅన్నారం, కురుమర్తి, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, ఈదులూరు, పరడ, నారెగూడెం, బొల్లేపల్లి, కట్టంగూర్‌లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, పీఏసీఎస్ క్లస్టర్ అధికారి సురేశ్ వేర్వేరుగా ప్రారంభించారు.

వేములపల్లి : ఆమనగల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి

నల్లగొండ సిటీ : మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను కనగల్ ఎంపీడీఓ రామయ్య ప్రారంభించారు.

వేములపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి రైతులు మద్దతు ధర పొందాలని డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని ఆమనగల్లులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.

నార్కట్‌పల్లి : మండలంలోని నెమ్మాని, జువ్విగూడెం, శాపల్లి, నక్కలపల్లి, పల్లెపహాడ్, బాజకుంట, అక్కెనపల్లి, తొండల్‌వాయి, మాండ్ర, తిరుమలగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీఏ ఏపీడీ శారద ప్రారంభించారు.

కొండమల్లేపల్లి : మండంలోని పెండ్లిపాకల (బాబ్లతండా), చిన్నఅడిశర్లపల్లి సమీపంలో కొనుగోలు కేంద్రాలను డీటీసీఎస్ శ్రీనివాస్‌గౌడ్, ఏఓ వెంకన్న ప్రారంభించారు.

మాడ్గులపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని ఏపీఎం అనూక్ సూచించారు. సోమవారం మండలంలోని ఆగామోత్కూర్, చిరుమర్తి, పాములపహాడ్, గ్యారకుంటపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.

ఇఫ్తార్ విందులో మంత్రి కోమటిరెడ్డి

రామగిరి, ఏప్రిల్ 1 : నల్లగొండ పట్టణంలోని మదీనా మసీద్‌లో సోమవారం ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లా దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లింలకు ఇఫ్తార్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, గుమ్ముల మోహన్‌రెడ్డి, ముస్లింలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన రేగట్టె

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోమవారం నల్లగొండకు విచ్చేసిన సందర్భంగా మార్గమధ్యంలో వివేరా హోటల్‌లో కాసేపు ఆగారు.

ఆయనను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.

పోస్టాఫీస్ వద్ద ఖాతాదారుల నిరసన

నిరసన తెలుపుతున్న ఖాతాదారులు

నందికొండ, ఏప్రిల్ 1 : పోస్టాఫీస్‌లో జమ చేసుకున్న నగదును తమకు ఇవ్వాలని నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ మున్సిపాలిటీలోని పైలాన్ కాలనీ పోస్టాఫీస్ ఎదుట సోమవారం ఖాతాదారులు నిరసన వ్యక్తం చేశారు. తమ డబ్బులు తమకు ఇచ్చేవరకు పోస్టాఫీస్‌లో ఎలాంటి లావాదేవీలు నిర్వహించకూడదని సబ్ పోస్ట్ మాస్టర్ రంగయ్యను నిలదీయడంతో ఆయన ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పైలాన్‌కాలనీలోని పోస్టాఫీస్‌లో సబ్ పోస్ట్‌మాస్టర్‌గా విధులు నిర్వహించిన రామకృష్ణ చేతివాటం ప్రదర్శించి ఖాతాదారుల ఖాతాల నుంచి సుమారు రూ.2 కోట్ల వరకు నగదు స్వాహా చేశాడు. ఈ విషయంపై విచారణ చేపట్టి 4 నెలలు గడుస్తున్నా పోస్టల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ తమకు డబ్బులు తిరిగి ఇవ్వడంలో అలసత్వం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. దేవరకొండ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మదన్‌మోహన్ పోస్టాఫీస్ వద్దకు వచ్చి బాధితులతో మాట్లాడారు సబ్ పోస్ట్‌మాస్టర్‌పై విజయపురి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, ఎవరి ఖాతాలోని నగదు స్వాహా చేశాడో వారి ఖాతాల వివరాలను పరిశీలించి నివేదిక తయారు చేశామన్నారు. మోసానికి పాల్పడిన సబ్ పోస్ట్‌మాస్టర్ రామకృష్ణ స్టేట్‌మెంట్ రికార్డు చేసి నివేదికలను ఉన్నతాధికారులకు పంపాల్సి ఉందని, త్వరలోనే ఖాతాదారులకు నగదు తిరిగి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

నల్లగొండలో బీఆర్ఎస్‌దే విజయం

- ఆ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

నల్లగొండ సమావేశానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 1 : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సోమవారం నల్లగొండలోని లక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా దస్రూనాయక్ మాట్ల